

బిబ్రూదాల కథ

తోక్రానీ మారువేషంలో ఉన్న మహానుభావుడు. త్యాగమూర్తి. కేవలం ఒక స్నేహితుకికిచ్చిన మాటకోసం, అతనిపట్ల విశ్వాసంకొద్దీ ఒక సైతానులాటి సెక్స్పాట్రికు ఆశ్రయం యిచ్చి అయినవార్కీ కానివారికీ కూడా చెడ్డవాడై ఉద్యోగం పోగొట్టుకొని, భవిష్యత్తు నాశనం చేసుకొని ఇప్పుడు స్వగ్రామంలో డాల్ మోటా అమ్మకు బ్రతుకుతున్నాడు.

నేను బొంబాయిలో హీరో నవుదామని వెళ్ళినపుడు తోత్రానీ ఒక మంచి గుడ్డలకంపెనీలో గుమాస్తా చేస్తున్నాడు. నేను వాళ్ళయింట్లో అద్దెకుండేవాణ్ణి. పనిలేక తోత్రానీతో పాటు, కొట్టుమీదే కూర్చుంటూండే వాణ్ణి. ఆ కొట్టు యజమానికి ఒక చిన్న ఫిలిం డిస్ట్రిబ్యూషన్ కంపెనీలో బుల్లివాటా ఉండేది. ఆ సంబంధాన్నిబట్టి సినిమావాళ్ళు కొందరు ఆ కొట్టు లోనే గుడ్డలు కొనేవాళ్లు, కొన్ని కంపెనీలలో వేషాలకి కావలసిన గుడ్డ లన్నీ అక్కడే బేరం అయ్యేవి. అసలందుకే అతను డిస్ట్రిబ్యూషన్ వ్యాపారంలో వాటా కలపడం అనుకోండి. సరే ఆకొట్టుకి గిరిధర్‌లాల్ అని ఒక కాబోయే ప్రొడ్యూసరూ, అతని నెక్స్టు పిక్చర్‌లో హీరోయిను వేసే దిల్రుబాలా తరచు వస్తూ ఉండేవాళ్లు. దిల్రుబాల అసలు పేరు సీతానీ లెండి. సింధీ పిల్ల. దివిటి దీపం పెట్టొచ్చు. అంత చక్కని చుక్క. దానికి పూర్వాశ్రమంలో ఒక్క మొగుడు, నలురు పిల్లలూ వుండేవాళ్ళు గిరిలాల్ తన షాడో ఫిలింయూనిట్‌కి తారలు కావాలని ఎడ్వర్టయిజ్‌మెంటు చేస్తే ఈపిల్ల అప్లికేషను వేసి చక్కావచ్చింది. ఆ వెనకాలే మొగుడూ, పిల్లలూ వచ్చారు. చాలా గొడవైంది లెండి. మా కాపరంలో చిచ్చు పెడతావా అని గిరిలాల్‌తో పోట్లాడాడు ఆ వెర్రిబాగుల మొగుడు. పిల్లలు ఏడిచారు. అతను ఏడిచాడు. నాదేముంది తీసుకెళ్ళండి అన్నాడు గిరి. కాని, ఈ సీతానీ కదిలేనా? నీ సీతానీ ఎప్పుడో చచ్చిపోయింది. ఫోఫో. నాపేరు దిల్రుబాల అంది. చేసేదిలేక ఓ యేడుపు ఏడిచి వెళ్ళి పోయాడు, మొగుడు పిల్లల్ని తీసుకుని. ఆ గొడవలో మా నేస్తం తోత్రానీ పెద్దమనిషి పాత్ర ధరించి గిరిలాల్‌కి మాట సాయం చేశాడు. అందుచేత గిరిలాల్, తోత్రానీకి తన 'షాడో యూనిట్' లో కారెక్టరాక్టరు వేషం ఇస్తానన్నాడు.

'షాడో యూనిట్ అంటే మీకు తెలీదా? సినిమాలో సోమలింగా లన్నమాట. డబ్బూ గిబ్బూ లేనివాళ్లు అది వస్తే గిస్తే తియ్యబోయే డైరక్టర్లూ, నటులూ, పాటగాళ్ళూ అందులో ఉంటారు. ఇప్పుడు ఈ గిరిలాల్ ఉన్నాడే ఇతను ఓ పెద్ద సినిమా ప్రొడ్యూసర్‌కి సెక్రటరీ.

ఎప్పుడో అప్పుడు అతనికి డబ్బు వస్తుంది గదా. అప్పటికి పలుకుబడి రెడీగా ఉంటుంది. అప్పుడు తీసే పిచ్చరుకి ఇప్పట్నుంచీ అయిదారు కథలు రాయించుకుని ఉంచుకుంటాడు. సినిమా కవులు కావాలని తహతహలాడే వాళ్ళచేత. అలాగే కొందరు వర్ధమాన నటులకీ, మ్యూజిక్ డైరెక్టర్లకీ ఆశలు పెడుతూ ఉంటాడు. ఇదన్నమాట 'షాడో యూనిటు' ఇంగ్లాండులో షాడో కాబినెట్‌లు ఉండవు? అలాగ. ఇలాటి షాడో కంపెనీలు ఫీల్డులో జోర్లు ఉంటాయి. సెక్రటరీలు, ప్రొడక్షనుమానేజరు, డిస్ట్రిబ్యూషను ఆఫీసు మేనేజర్లూ, కారూ, షేరు వగైరా బ్రోకర్లూ ఎక్కువగా వీటిని నడుపుతూ ఉంటారు. ఏం? ఇప్పుడు సీతానీ అనే దిల్రుబాల చేరింది గిరిలాల్ షాడో యూనిట్‌లో. ఆమె అసలు ఫిలిం పేరు దిల్రుబా. అయితేనేం. న్యూమరాలజీ ప్రకారం ఓ అక్షరం తక్కువైందిటలే. అలాఉంటే బెడిసికొట్టి ఊడిచేస్తుంది. అంచేత 'దిల్రుబాల' అన్నారు.

ఇలా ఉండగా గిరిలాల్ పదివేల రూపాయలదాకా నిలవెయ్యడం పూర్తి అయింది. అప్పటికి దిల్రుబాల రెండు మూడు చిత్రాలలో చిన్న వేషాలేసి ఫిలింఫీల్డులో కొంత పేరు తెచ్చుకుంది. ఇంక రేపోమాపో ప్రొడక్షన్ కంపెనీ పెట్టాలని గిరిలాల్ సన్నాహాలు చేస్తూఉండగా, అతని యజమాని అయిన పెద్ద ప్రొడ్యూసరు విదేశయాత్రకి బయల్దేరి, ఇతన్ని కూడా రమ్మన్నాడు. ముమ్ముందు ఆయన సాయం అవసరం ఉంటుందన్న ఊహతో, గిరిలాల్ తన కార్యక్రమం ఆపుచేసుకుని, టూరుకు బయల్దేరాడు. కాని అతని గుండెల్లో రాయిపడింది. దిల్రుబాల సంగతేమిటని. దిల్రుబాలకి ఎవరూ లేరు. పైగా సినిమాలో వేషాలేస్తోంది. తీరా తను తిరిగి వచ్చే సరికి ఆవిడగారు తారామణి అయిపోతే తనమొహం చూస్తుందా? పోనీ కూడా తీసికెళ్ళందికి వీల్లేదు. ఏం చెయ్యాలో అతనికి పాలుపోలేదు.

దిల్రుబాలకి కూడా ఏమీ పాలుపోలేదు. ఆమెకి గిరిధరలాల్ అంటే చాలా యిష్టం. తను తారాపథం ఎక్కడానికి అతగాడే నిచ్చెనను వేస్తాడనీ ఎక్కాక అక్కడ హుషారుగా షికారు తిరగడానికి, కారూ, తారుదారీ వేయిస్తాడనీ ఆమె ఆశలు పెట్టుకుంది. అందువల్ల అతనికి తనమీద

నమ్మకం గౌరవం పోకుండా ఉండాలి. తను అలా వున్నప్పటికిని అతనికి తెలుస్తుందా, తెలిసినా నమ్ముతాడా, ఎలా నమ్మించడం అని ఆమె మథనపడింది.

సమకాలికుడి రచన నడకా, సుమకోమలి నడతా కూడా ఎంత తీరుగా వున్నా ఎక్కడో అక్కడ ఎందుకో అందుకు వంక పెట్టించుకోవడం పరిపాటి అని ఒక పెద్ద మనీషి లోకరీతిమీద 'శాన్స్‌క్రిటీక' చెప్పాడు.

ఈ ముక్కని దిల్రుబాల పుస్తకంలో చదువుకొనక పోయినా, జీవితంలో తెలుసుకుంది. అందువల్ల గిరిధరలాల్ మనసులో తనగురించిన చింత రవంత కూడా లేకుండా ఎలా సాగనంపడమా అని ఆలోచించింది దిల్రుబాల.

ఇటు అతగాడూ ఈమెని ఎవరికి ఒప్పగించడమా అని ఆలోచించాడు చెడ ఆలోచించాడు.

చివరికి తోక్రానీమీదకి పోయింది అతనిబుద్ధి. తోక్రానీని గిరి చాలాకాలంగా ఎరుగును. తోక్రానీ సంసారి. ఇద్దరు పిల్లలు. పైగా అతనిజుట్టు నెరిసింది — తనంత కాకపోయినా .... పైపెచ్చు తోక్రానీ భార్య గయ్యాళి దానికితోడు అతడు భయస్థుడు. తనకు అడపా తడపా డబ్బు అవసరమైతే సర్ది, తను ఇచ్చేదాకా ఆఊసు ఎత్తకుండా ఊరుకున్న మహానుభావుడు. అంచేత గిరిధర్‌లాల్‌కు ఎంతో విశ్వాసం. తనకి అంత ఉన్నపుడు అందులో సగమేనా అతనికి ఉండదా అని తీర్మానించుకున్నాడు గిరి.

తోక్రానీకి తన సమస్యని వివరించి, ఈమె సంరక్షణ భారం అతని భుజస్కంధాలమీద పెట్టడానికి అట్టేసేపు పట్టలేదు. అంతవరకు పరిచయం స్థాయిలో ఉంటూవచ్చిన వాళ్ళ సంబంధం అమాంతం స్నేహం అయిపోయింది. గిరి వంటి పలుకుబడిగల ప్రౌఢ్యూసరు సెక్రటరీ, కాబోయే

ప్రొడ్యూసరు తన దగ్గరకు స్వయంగా వచ్చి అడిగినందుకే పొంగి పోయాడు శేఖ్రానీ. 'మేరా సారా జిందగీ ఆప్‌కో దేదూంగా గిరిధర్ బాబూ' అన్నాడు అతడు ఉద్వేగంతో వణికిపోతూ "బస్‌బస్" అన్నాడు గిరి తృప్తిగా. కాని, శేఖ్రానీ పొంగు చల్లారక కొంచెం కుడి ఎడమా ఆలోచించాడు ఇంట్లో బీబీ ఏమంటుందో, బేబీలు ఏమనుకుంటారో అని మూలిగాడు. తన షాపు యజమానికి ఈ సంగతి — ఇలా శేఖ్రానీ ఒక సినీనటీమణిని తన యింట్లో ఉంచుకున్నాడని తెలిస్తే ఆయన ఏమంటాడో. నౌకరీ కేం తంటావో. తన వాడలో రోమియోల జోరు ఎక్కువగా ఉంది. వాళ్ళేంచేస్తారో. సినిమాలలో ఒక జాతివాళ్ళు ఓ పాట అందుకుంటే రెండో జాతివాళ్ళు — ఆడగానీండి మగగానీండి రెండో చరణం అందు కుంటారే—అసలు అలా అందుకునేదాకా ప్రాణం విలవిల లాడుతుందే— మరి ఈ రోమియోలు ఈలలూ ఆవీవేస్తే దిల్రుబాల ఇట్నించి పాటలు అందుకుంటే, తను ఏం చెయ్యగలడూ—ఆ పాటవరస పొరుగువాళ్ళకి నచ్చకపోయినా దిల్రుబాల వరస తనభార్య ఇందిరానీకి నచ్చకపోయినా తను ఏం జవాబిస్తాడు ?....

గిరిధరలాల్ ఒక్క చిరునవ్వుతో శేఖ్రానీ ధర్మసందేహాలన్నీ చెరిగిపారేశాడు. నీ ఉద్యోగానికి నేను తియ్యబోయే పిక్చరులో యియ్య బోయే కారెక్టరాక్టరు కారెక్టరు అడ్డు అన్నాడు. నీ పరువుకి నా పిక్చరువల్ల వచ్చే డబ్బు అడ్డు అన్నాడు. నీ బీబీ కోపానికి, దిల్రుబాల అడ్డు అన్నాడు.

అతడు టూరుకి బయల్దేరే రాత్రి, పెంద్రాళే దిల్రుబాలని, ఆమె తాలూకు సూటు కేసునీ, మూణ్ణెల్లకీ మూడొందల రూపాయాలనీ శేఖ్రానీకి ఒప్పగించి సెలవు తీసుకున్నాడు.

"నేను తిరిగి రావటానికి మూణ్ణెల్లు పడుతుంది. వస్తూనే సొంత ప్రొడక్షన్ ఆరంభిస్తాను. ఈలోగా దిల్రుబాల పెరగరాదు. తరగరాదు. ఏమైనా ఛాన్సులొస్తే చిన్నచిన్న వేషాలకే ఒప్పుకో. అడిగనక హఠాత్తుగా

పైకొచ్చేసి పెద్దస్టారు అయిపోయే ప్రమాదం రాకుండా అలాటి వేషాలు దొరక్కుండా చూడు. అది జరిగితే ఇది మన మొహం చూడదు. చూడకపోతే, ఆనక మన ప్రొడక్షన్‌కి చవగ్గా ఇంత మంచి హీరోయిను దొరకదు. అయ్యో ఆమె అభివృద్ధికి అడ్డుపడడమా అని శంకించకు. నేను వచ్చాక ఎలాగా పైకి తెచ్చేస్తాను గదా. అంచేత తప్పులేదు.

"ఏ కంపెనీకి ఒంటరిగా వెళ్ళనీకు. సెలవేనాపెట్టి వెళ్ళు. దాని కోసం నీకు రెండు వందలు ఇస్తున్నా. రాగానే ఇంకో రెండొందలూ, ఫిలింలో ఫస్టుక్లాస్ రోలూ ఇస్తాను."

ఇది శోక్రాసీకి గిరిధర్‌లాల్ నూరిపోసిన నీతి.

తరువాత దిల్రుబాలనుకూడా పక్కకి పిలిచి హితబోధ చేశాడు. "బాలా! శోక్రానీని నీ తండ్రిగా, వీలైతే తాతగా చూసుకో. వాళ్ళావిడని మటుకు 'నానీ' అనకు. దీదీ అను చాలు. నేను లేను కాబట్టి కాస్త రంగు బట్టలూ అవి తగ్గించు. ఎవర్నీ — ముఖ్యంగా సినిమావాళ్ళని నమ్మకు. స్టుడియోకి వెళ్ళితే శోక్రానీని కూడా తీసికెళ్ళు. పెద్దవేషాలు ఒప్పుకోకు నువ్వు హీరోయిను వేషం ఆరణాలకే ఒప్పుకుని దక్కించుకున్నా ననుకున్నా, హీరోయినులు పావలాకే ఒప్పేసుకుని మూడోనాటికల్లా నిన్ను వెళ్ళగొట్టించేస్తారు. పడ్డశ్రమ వృధా. ఆలా రెండు ఛాన్సులుపోతే జన్మలో ఇంక పైకిరావు. సెలవ్." అన్నాడు గిరిలాల్.

అతని కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. దిల్రుబాల కళ్ళల్లోకూడా గ్లిసరిన్ లేకుండానే నీళ్ళు తిరిగాయి.

"కథ బలీయమని తెలుసూ" అన్నాయి అతని కళ్ళు.

"—తెలుసు నాకు నీ మనసూ" అన్నాయి ఆమె కళ్ళూ....

.... తరవాతి చరణం తిరగేసి పాట పొరబడింది దిల్రుబాల. ఆ ఝూజ్జెల్లూ దూరదేశాలలో గిరిలాల్ పడ్డ బెంగక్షోభ అతని డైరీకే

తెలుసు. ఇక్కడ దిల్రుబాల సంరక్షకుడు త్రోక్రానీ పడ్డ క్షోభ అతనికి కూడా పూర్తిగా తెలీదు. దిల్రుబాల అమాయిక. నాయిక కావాలన్న ఊహ ఒక్కదానికే ఆమె చిన్న మనసులో చోటు ఉన్నందువల్ల ఇతర ఆలోచనలకీ బెంగలకీ అందులోకి అడ్మిషన్ లభించలేదు. అసలు దిల్రుబాలకి గిరిలాల్‌మాట త్రోసిరాజనాలని ఊహలేదు. అతను చెప్పినట్టే చేసింది. అతను కాస్త రంగుబట్టలూ అవీ తగ్గించి కట్టుకోమని చెప్పాడు. దిల్రుబాల అలాగే చేసింది. లోగడ ముప్పాతిక గజంపెట్టి కుట్టించుకున్న జాకెట్‌లు అవతలపారేసి, అరగజంతోనే కొత్తవి కుట్టించుకుంది. చీరెలు, లంగాలూ మరీ ముతకవి ఉంటే, దేశంలో పత్తి ఉత్పత్తి కృషికి అన్యాయంచేయడం అవుతుందని రంగుహంగుల సినీదేవతా వస్త్రాలు సంపాదించింది, వాటితో త్రోక్రానీ జలుబు వదిలిపోవడమే కాకుండా మళ్ళీ రావడానికికూడా వీల్లేనంత కట్టుదిట్టం జరిగింది.

అంచేత ఇవన్నీ త్రోక్రానీ కంటికింపు కావడం బదులు కంటగింపుకు తోవతీశాయి. దాని మూలాన దిల్రుబాలకి అతనిమీద చిరాకువేసింది. సరే ఓనాడు దిల్రుబాల త్రోక్రానీ దుకాణానికొచ్చి గుడ్డలు తీయించింది. షాపులో షేరు హోల్డరు మల్లే ఆమె ధాటీగా ఖరీదైన గుడ్డలు తీయించి గజాలూ ఫర్లాంగుల కొద్దీ కోయించి కుప్పపోయిస్తూ ఉంటే త్రోక్రానీ ఉండబట్టలేక పోయాడు. దిల్రుబాల దగ్గర డబ్బు కొల్లలుగా లేదు. ఆమెను భరించ డానికని గిరిధర్‌లాల్ మూణ్ణెల్లకు కలిపి యిచ్చింది మూడొందలే. ఇలా గుడ్డలు కొనేస్తే షాపు యజమాని ఏమంటాడు?

చాలా ఆలోచించి కొంచెం తటపటాయించి, "సీతానీ! డబ్బు లేదని తెలుసుగదా గుడ్డలెందుకలా కోయించేస్తావు?" అన్నాడు లాలనగానే.

దిల్రుబాల పూర్వాశ్రమం పేరు సీతాని అని అతనికి తెలుసు. రేపొద్దున్న ఆమె స్టారు అయినా అంతా దిల్రుబాల అని పిలిస్తే సీతానీ అని పిలవగలపాటి విలవగల వర్గంలో తనుండాలని ఇప్పట్నించీ ఆపేరు అలవాటు చేస్తున్నాడు.

సీతాసీ అనే దిల్రుబాలకి ఒళ్లు మండిపోయింది. చిన్న పిల్ల ననుకున్నావా అన్నిటికీ అలా అడ్డు తగులుతావు అంది. డబ్బు లేనందున చిన్నబుచ్చుకోబోతోంది. ఇదే అదను అనుకొని త్రోక్రాని ఇంకొంచెం పెద్దరికం వహించి ఆమెను మందలించ బోయాడు.

"ఎక్స్ క్యూజ్ మీ" అంది లావుపాటి కంఠం ఒకటి. దాని తాలూకు శాల్తీ ఆరడుగుల రెండంగుళాల పొడుగు, అడుగున్నర వెడల్పు, తొమ్మిదంగుళాల దళసరీ ఉంది. నల్లగా ఉంది. అంచేత తెల్లటి సూటులో బసచేసింది. జేబులో చాలా డబ్బుంటుందనడానికి సూచనగా రెండు బంగారపు పళ్లు ఉన్నాయి.

'జీ!' అన్నాడు త్రోక్రానీ, ఏంగుడ్డలు కావాలన్నట్టు చూస్తూ.

'నాక్కాదు ఆవిడకేంగావాలో ఇవ్వండి' అన్నాడు అతగాడు.

త్రోక్రానీ విస్తుపోయాడు.

"అందమైనవాళ్ళు అందమైన చీరలు ఏరుతున్నపుడు డబ్బు అడ్డు రాకూడదు. నేను సహించలేను." అన్నాడు తెల్లసూటులో నల్లాయన పచ్చగా నవ్వుతూ.

త్రోక్రానీ ఇంకా తెల్లబోయాడు. అతను తెల్లబోతున్న కొద్దీ దిల్రుబాలకి ఉత్సాహం పొంగిపోతోంది. ఐదేళ్ళక్రితం కరాచీలో ఉండగా ఒకసారి దిల్రుబాల భర్తతో సినిమాకి వెళ్ళినపుడు ఎవడో ఆమెనిచూసి ఎరిగున్నట్లు ఇకిలించాడు. వాడి సాహసానికి అబ్బురపడి దిల్రుబాల సకిలించినట్లు నవ్వింది. చుట్టూ ఉన్నవాళ్ళు చూసి నవ్వుకున్నారు. దిల్రుబాల మొగుడికీ సిగ్గుతో ఒళ్ళు చచ్చిపోయింది. యింటికొస్తున్నప్పుడు కోపం ఆపుకోలేక ఎవరూ లేని సందులో హఠాత్తుగా ఆగి ఆమెని తిట్టడం మొదలెట్టాడు. దిల్రుబాల మొగుడి చాదస్తానికి నవ్వింది. అతను లెంపకాయ కొట్టాడు. ఆమెకి ఏడుపు బదులు కోపం వచ్చి తిక్కరేగింది. క్షణం తరవాత మొగుడి దెబ్బలతో చెంపమీద చెత్తరేగింది. ఆ స్థితిలో

లావుపాటి అల్లావుద్దీన్ అడ్డుపడి మొగుణ్ణి హడలగొట్టాడు. అంతవరకూ రెచ్చిపోతున్న భర్త, అల్లావుద్దీన్ చేయిచేసుకోగానే తెల్లబోయి, 'మగర్ యే మేరీ బీబీ' అంటూ తగ్గిపోతున్నప్పుడు దిల్రుబాలకి కుర్రతనపు కసికొద్దీ వుత్సాహం పొంగిపోయింది....

తరవాత వారం రోజులూ, భర్తను ఓదార్చి, తను ఏడిచి, 'సదా నీపాదదాసినే' అని ధైర్యం చెప్పింది. ఎంత చేసినా భర్త మళ్ళీ పాతస్థితికి రాలేదు. పైగా అన్నిటికీ ఆమెను శంకించడం, కొట్టడం మొదలెట్టాడు. అక్కడితో దిల్రుబాలకి క్రమంగా భర్తమీద, జీవితంమీద కూడా మోజు విరిగిపోయింది — ముగ్గురు పిల్లల్ని కన్నప్పటికిన్నీ.

ఈసారి అదే సన్నివేశం రోక్రానీ కొట్టులో జరిగింది. (పిల్లల్ని కనడం కాదని పాఠకులు గ్రహించ ప్రార్థన) రోక్రానీ మొగుడు కాకపోయినా, సంరక్షకుడుగా తనని అవమానిస్తున్నాడు. ఇప్పుడు ఎవడో ఈ హీరో అడ్డుపడి తన శత్రువుని చితగ్గొట్టేలా ఉన్నాడు.

*　　*　　*　　*

రోక్రానీ, 'ఎవరు మీరు?' అన్నాడు.

"నా పేరు రాడ్రిగో. లిస్బన్ ఫిలింస్ గోవా లిమిటెడ్ కి మేనేజింగు డైరెక్టర్ని."

దిల్రుబాల సంభ్రమాశ్చర్యాలతో అతనివంక చూసింది.

ఎవరీతడు? తనను స్వర్గలోకంలో షికారు తీసిగెళ్ళడాని కొచ్చిన దేవేంద్రుడా? రాక్షసుడినుండి రక్షించవచ్చిన రాజకుమారుడా? కేవలం వస్త్రదానంచేసిపోవచ్చిన లాల్జీయా?

"అయామ్ క్రిస్టొఫర్ రాడ్రిగో మదామ్!" అన్నాడు దిల్రుబాల సందేహాలకు జవాబుగా.

“మే దిల్రుబాలా హూ శుక్రియా” అంది దిల్రుబాల ‘అందమైన హిందీ హీరోయిన్‌ల నాజూకుపోజులో.’ (అందమైన అన్నమాట కొంత వరకూ, పోజుకు కూడా వర్తించగలదని గ్రహించ ప్రార్థన.)

“సునీయే, మెతో .... దటీజ్ .... అయిమీన్ — వుయ్‌తో .... హమ్‌హై — లిస్బన్ ఫిలింస్ ప్రయివేట్ లిమిటెడ్ — వోతో హమా రాహె. హమేక్ బడీ తస్వీర్ ఉతాలేంగే. మేరా మతలబ్ యే హైకి ఉస్మే దూస్రీ హీరోయిన్ కీ రోల్ — డాల్‌నా — క్యా. పసంద్ హై?” అన్నాడు రాడ్రిగో హడావుడిగా. (లిస్బన్ ఫిలింస్‌వారు ఒక పెద్ద ఇంటర్నేషనల్ ఫిలిం తీస్తున్నారు. అందులో మీకు రెండో హీరోయిను వేషం వెయ్యటం ఇష్టమేనా అని తాత్పర్యం).

దిల్రుబాల నవ్వింది. “ఇదిగో చూడు పిల్లాడా. నేను సింధీదాన్ని. నువ్వు గోవావాడివి. నీకు ఇంగ్లీషూ, నాకు గోవనీసూ, మనిద్దరికీ హిందీ, కనీసం సింధీకూడా రావు. అంచేత సుబ్భరంగా తెలుగులో మాట్లాడుకుందాం. “ఎందుకొచ్చిన రంధి” అంది ఆ నవ్వు.

ఇంత సేపూ, టెన్నిస్‌మాచ్ ప్రేక్షకుడిలా అటూయిటూ చూస్తున్న తోక్రానీ యిక ఉండబట్టలేక పోయాడు. “బేటీ సితానీ జరా సునో” అంటూ అడ్డుపడబోయాడు.

“బస్ బస్” అని రాడ్రిగో అతన్ని కొనగోట దుమ్ముదులిపినట్లు ఫ్రేములోంచి మీటి పారేశాడు. తరవాత అతను, దిల్రుబాలా హడావుడిగా మాట్లాడేసుకున్నారు. ఆ పిల్ల లిస్బన్ ఫిలింస్ వారి నెస్టు పిచ్చరులో సెకండు హీరోయినుకి ఒప్పేసుకుంది. అడ్వాన్సు అతి త్వరలోనే ఇచ్చేస్తానని రాడ్రిగో ఒప్పేసుకున్నాడు. రిహార్సల్సు రేపే నన్నాడు. తన ఎడ్రసు కార్డిచ్చి, తోక్రానీ వేపు హేళనగా చూసి నవ్వి, టోపీ సర్దుకుని వెళ్ళిపోయాడు.

తక్షణం తోక్రానీ విజృంభించాడు. గిరిధరలాల్ దిల్రుబాలను తనకు ఒప్పగించాడన్నాడు. ఈలోగా ఆమెకు హానిరాకుండా చూసే పూచీ

తనదన్నాడు. తన అనుమతి లేకుండా ఆమె ఇలా పైకొచ్చేయడం బాగులే దన్నాడు. రాడ్రిగో పుట్టి పోకిరీవెధవ అని వెల్లడించాడు. పోకిరీ వెధవల్ని నమ్మకూడదని హెచ్చరించాడు. తనకి దిలుభ్రిబాల వరస నచ్చలేదన్నాడు.

'చుప్ రహో బాబా' అంది దిలుభ్రిబాల టూకీగా, విసుగ్గా.

లోకాభ్రినీ చిన్నబుచ్చుకున్నాడు. దుకాణంలో ఇతర గుమాస్తాలు అటుతిరిగి నవ్వుకున్నారు. లోకాభ్రినీ జన్మెత్తి నలభై యేళ్ళు దాటుతున్నా ఎన్నడూ అంతమాట అనలేదు. పడలేదు. ఇన్నాళ్ళకి ఈ వయసులో సినిమామోజు పుట్టడం, దానికి అపశకునంలా ఇలాటి మాటపడడం జరిగాయి. అన్నిటికన్న ముఖ్యం, ఇపుడు గిరిలాల్‌కు తను యిచ్చిన మాట గంగలో కలిసిపోయేలా ఉంది.

కట్టు తప్పుతున్న ఈపిల్లని ఎలా అదుపు చెయ్యాలో అతనికి తోచలేదు. అప్పటికి తమాయించుకున్నాడు.

* * * *

ఆ రాత్రి తొమ్మిదింటికి దిలుభ్రిబాల లోకాభ్రినీ ఇంటికొచ్చింది. దుమ్మెత్తి పోసింది. లోకాభ్రినీ భార్య ఇందిరానీకి ఇదేమీ బోధ పడలేదు. చపాతీలకర్ర చేతపట్టుకున్నా సంగతి తెలియనందువల్ల ఎవర్ని తన్నాలో తేలక ఆవిడ ఎత్తిన చెయ్యి ఎత్తినట్టే ఉంచి చూస్తోంది — 'ఫ్రేము కట్టిన చైతన్యం'లా. లోక్రానీ కూతురు, పధ్నాలుగేళ్ళ చిన్నది, పోట్లాట గురించి పట్టించుకోకుండా, తిన్నగా దిబ్రుబాల దగ్గరకు వెళ్ళి ఆమె పైటచెంగు ప్రశస్తి చేసిచూసి, తన దుపట్టాతో పోల్చిచూచుకుని దిగులు పడుతోంది. ఇందిరానీకి చెయ్యి దింపేందుకు ఇది ఓ మోస్తరు అవకాశంగా కనిపించి, చపాతీకర్ర సహా కూతురునెత్తిన చెయ్యి దింపింది; ఆ పిల్ల మాతృ భాషలో ఏడవడం, తల్లీ ఫలానా అని చెప్పుకోడానికి వీల్లేని భాషలో కూతుర్ని తారస్థాయిలో మందలిస్తూ, ఎదురుగుండా వున్న 'బాజారీ'

(దిల్రుబాల) ని దుమ్మెత్తి పొయ్యడం, వీళ్ళందర్నీ మించి దిల్రుబాల మూడు భాషలలో లోక్రానీని తిట్టడం, ఇన్ని కలకంఠ స్వరాల మధ్య రెండు సెకండ్లకి మూడుసార్లు చొప్పున లోక్రానీ, 'మగర్ సునో' అంటూ ఉండడం, ఇవిగాక ఇంట్లో చిందర వందరగా ఉన్న (ఇంటివాళ్ళ, ఇరుగు పొరుగుల) చిల్లర మల్లర పిల్లల అల్లరి కేకలూ వగైరాలూ పొరుగు వాటాలలోంచి వినిపించే 'గృహమేనా స్వర్గసీమా?' అనేందుకు నిదర్శనాలూ కలిసి, మొత్తంమీద దేశవాళీ అపరాధ చిత్రాల టైటిల్ మ్యూజిక్ అనే భ్రమను కలిగిస్తున్నాయి. బాంబే హారర్ చిత్రాలలో మొదటిసీనులా కనిపిస్తున్నాయి. ఈ భ్రమవల్ల ఎదటి మేడ బాల్కనీ జనంతో కిటకిటలాడిపోతోంది. కిందని ఎవడోటిక్కెట్లు అమ్మేస్తున్నాడు.

ఇందులో సారాంశం: ఆ సాయంకాలం లోక్రానీ దిల్రుబాల ఇంటికి తాళంమీద తాళంవేసి చక్కావచ్చాడు. దిల్రుబాల మకాం గిరిలాల్ ఇంట్లోనే. రాడ్రిగో ఫిలిం బేరం రాగానే ఆయింట్లో ఏం అఘాయిత్యాలు జరుగుతాయోనని లోక్రానీ గుండె బేజారైపోయింది. కథ శ్రుతిమించ కుండానే దిల్రుబాలని ఇంట్లో తెచ్చిపెట్టుకోవడం మంచిదనుకున్నాడు. చెబితే వినేరకం కాదని, ఆ యింటికి తాళంమీద తాళంవేసి, చక్కావచ్చాడు.

* * * *

'తాళం యిచ్చెయి' అంది దిల్రుబాల.

'తాళం నేను వెయ్యలేదు. గిరిలాల్ అప్పులవాళ్ళెవరో వచ్చి, వేసి వెళ్ళారు' అన్నాడు లోక్రానీ.

'బద్దల కొట్టేస్తాను.'

'అలాచేస్తే ఖైదులో పడేస్తారు నిన్ను.'

దిల్రుబాలకి ఏడుపొచ్చింది. ఇప్పుడెలా? నా బట్టలూ, నగలూ, లిప్పుష్టిక్కు, పౌడరూ అక్కడే ఉండిపోయాయే. బట్టల మాటెలా

ఉన్నా, తెల్లారితే లిప్‌స్టిక్కు అవీ లేకపోతే ఎలా ప్రజల మొహం చూడడం' అని ఏడిచింది.

"నువ్వు గిరిలాల్ వచ్చేదాకా ప్రజలమొహం చూడకపోతే నా తాతలు తరిస్తారు" అన్నాడు శోక్రానీ కసిగా. ఇకనించి దిల్రుబాల తన యింట్లోనే ఉండాలని ఆర్డినెన్స్ జారీచేశాడు. భార్య ఆమోదం లభిస్తుందన్న దురభిప్రాయంతో. అసలు దిల్రుబాల - ఇంకో పావుగంట తరవాత వస్తే అతను భార్యకి సంగతి వివరించి ఒప్పించేవాడే. కానీ ఆమె హఠాత్తుగా వచ్చి పడడంతో పౌరుషం ప్రదర్శించక తప్పలేదు.

'చచ్చినా ఈ కొంపలో ఉండను' అంది దిల్రుబాల.

'చచ్చినా నిన్నిక్కడ ఉండనివ్వను' అంది గృహలక్ష్మి ఇందిరానీ.

'ఇది నాయిల్లు' అన్నాడు శోక్రానీ.

'అయితే నెత్తిన కట్టుకు ఊరేగు' అంది ఇందిరానీ.

శోక్రానీ మళ్ళీ జవాబు చెప్పేవాడే గాని, భార్య అన్న రెండు ముక్కలలోనూ ఒత్తు అక్షరాలు పలకడంలో ఊతం కోసం ఆమె అనుకోకుండానే చపాతీలకర్రతో అతని నెత్తిమీద తాళంవేసి, చివర్ని పంక్చువేషన్ కోసం గట్టి ఫుల్‌స్టాప్ పెట్టింది.

అందువల్ల శోక్రానీ వాళ్ళ తండ్రిగారిని పైకి స్మరించుకుని ఉన్న పళంగా కూలబడి పోయాడు. రక్తం కంటజూసే సరికి ఇందిరానీ కెవ్వున కేకేసి కళ్ళుతిరిగి పడిపోయి, మొహాన నీళ్లు చల్లలేదని మొగుణ్ణి తిట్టి పోసింది. పిల్లలు కూడబలుక్కున్నట్టు ఏడుస్తున్నారు. దిల్రుబాలకి ఏం పాలు పోక ఇందిరానీని సేదతీర్చ బోయేవరకు ఇరుగు పొరుగుల జనం వచ్చి తొంగిచూశారు.

దిల్రుబాల శోక్రానీ నెత్తి బద్దలుకొట్టి, అతని భార్య ఇందిరానీ పీక పిసిగేస్తోందని పుకారు తయారైంది....

రాత్రి పన్నెండింటికి ఈ సందడి సర్దుకుంది: తెల్లవారే సరికి ఇందిరానీ సామాను సర్దుకుంది.

ఈ కొంపలో అదో, మేమో ఉండాలి తేల్చుకో అంది గుమ్మంలోకి బండివచ్చాక.

"అది ఉండక తప్పదు. నేను లాల్‌జీకి మాట ఇచ్చాను." అన్నాడు రోకాప్రినీ కిటికీలోంచి ఎదిరింటి కిటికీలోకి చూస్తూ. భార్యతో వాదించి లాభంలేదని తెలుసు. ఇన్నాళ్ళకి తొలిసారిగా ఎదిరించాడు.

తెలతెలవారుతూండగా పుట్టెడువిచారంతో కోపంతో పిల్లలతో పుట్టింటికి బయల్దేరింది. ఇరుగుపొరుగులు నిశ్శబ్దంగా హాహాకారాలూ, మిరియాలూ నూరుతున్నారు.

బండి కదులుతూ ఉండగా అంతవరకూ మాట్లాడకుండా మూల కుర్చీలో కూర్చున్న దిలుప్రిబాల, హఠాత్తుగా తేలు కుట్టినట్టులేచి. కెవ్వన కేకేసి ఇవతలకి పరుగెత్తుకొచ్చింది. "దీదీ! దీదీ! ఠేరో! ఠేరో!!" అంటూ.

బండి ఆగింది. "పచ్చని మీ సంసారంలో చిచ్చు పెట్టడం నాకు గిట్టదు" అంటూ దిలుప్రిబాల తన కాళ్ళమీద పడుతుందని ఇందిరానీ దురాశ, రోకాప్రినీ భయమూ పడ్డారు.

దిలుప్రిబాలకి అంతదూరం ఊహ పోలేదు.

"అద్దం కనిపించలేదు. ఎక్కడ పెట్టావ్ దీదీ" అంది.

ఈ కథ మొదట్నించీ చూస్తున్న బండివాడికూడా కోపం వచ్చింది దిలుప్రిబాల మాటకి. 'ఛల్' అని బండి ముందుకు తోలేశాడు.

ఇంక చెప్పేందు కేముంది గురూ కేవలం మిత్రుడి కిచ్చిన మాట నిలబెట్టు కోవడానికని రోకాప్రినీ ఇంత మహా త్యాగం చేసి, దిలుప్రిబాలని

హాలాహలధారిగా భరించాడు. అతని త్యాగం అక్కడితోనే ఆగలేదు. కంపెనీ యజమాని, బలవంతాన వుద్యోగం త్యాగం చేయించి ఆ నెలకి జీతం డబ్బులు మూణ్ణెల్ల నోటీసు బదులుగా చివాట్లు, పదిహేనేళ్ళ సర్వీసుకి నెలకి రెండు చొప్పున 30 అభాండాల గ్రాట్యువిటీ ముట్ట చెప్పాడు. అతని యింటి యిరుగు పొరుగులవాళ్ళు లోకల్ సొసైటీలో పెద్దమనిషి స్థానం త్యాగం చేయించారు. మర్నాటికి పలుకుబడి త్యాగం చేయించారు. మూడోనాటికి శోక్రాని ఈ కంట్రకం భరించలేక సిగ్గూలజ్జాకూడా త్యాగం చేశాడు. ఇదంతా దేనికోసం? దిల్రుబాల కోసం. ఆమె గురించి గిరిలాల్‌కు చేసిన వాగ్దానంకోసం .... అంతేకాదు ఇంకో పదిరోజులు పోతే అన్న పానాల అవసరం నిర్జించడానికి ఆకలి దప్పికలుకూడా వర్జించవలసి రాగల పరిస్థితి ఆరంభమైంది.

ఇంతకీ కారణమైన దిల్రుబాలకి కృతజ్ఞత ఉందా? బొత్తిగా లేదు. అసలామెను అదుపులో ఉంచడం కష్టమైపోయింది. ఆ వాడలో ఆడంగులంతా ఇతనిమీద కత్తిగట్టారు. కారణం వాళ్ళతాలూకు జీవిత భాగస్వాములంతా దిల్రుబాలకోసం హృదయ కవాటాలు తెరచి, అందులో అర్ధాంగి కోటాపోగా మిగతా (తమ తాలూకు) సగం వాటాలో వాటాలు అమ్మజూపి షేరు ఫ్లోట్ చేయడం. దిల్రుబాలా పేట్రేగిపోతోంది. బాల్కనీలో నుంచుని సోలోలు పాడడం, విరహ విన్యాసాలు చేయటం ఎక్కువైపోతోంది. వాడలో ఆడవాళ్ళంతా వీళ్ళని వెళ్ళగొట్టే పరిస్థితి ఏర్పడింది. దీనికి ఫిలింలో ఛాన్సువచ్చినా బాగుండు ననిపించింది శోక్రానీ ప్రాణానికి. పోనీ నాతో చెప్పకుండా వాళ్ళందరితో లేచిపోరాదా అని అడిగేశాడు ఓరోజున దుఃఖం ఆపుకోలేక. దిల్రుబాల భోరున ఏడిచింది అపస్వరాల ఆర్కెస్ట్రాలా. నీతిలేనంత మాత్రాన నియమం చచ్చిందనుకున్నావా అని తిట్టిపోసింది. ఆ గొడవకి ఆమెని ఓదార్చవచ్చిన పెద్దమనుషుల తండాకి చాయ్‌నాస్తాలు ఇచ్చేసరికి శోక్రానీకి ఐదు రూపాయలు ఆరిపోయింది. హరి భగవంతుడా అనుకున్నాడు సింధీలో.

మూడోనాడు, దురదృష్టం, అష్టకష్టాలూ మారువేషాలు వేసుకుని చారి & చారి టాలెంట్ హంట్ సర్వీసు (ప్రయివేట్ బట్ అన్ లిమిటెడ్) అనే రూపంలో వచ్చాయి. సి. సి. టి. హెచ్. అంటే రెండు పేర్వేరు శాల్తీలు. ఒక దానిపేరు ఒ. టి. దురాచారి; రెండోది ఒ. టి. అనాచారి. తద్దినం (ఈ ఘట్టం ఆరంభమైన ఆ రోజు) పొద్దునే ఈ రెండు చాట్లా వీధిలో పచారుచేస్తూ ఉండగా రోక్రానీ చూశాడు.

'ఎవరు కావాలి' అన్నాడు రోక్రానీ సినిమావాసన పసిగట్టి.

'వేటాడుతున్నాం టాలంటు కోసం' అన్నారు. చారి అండ్ చారి కంపెనీ చారులు.

రోక్రానీ పొంగిపోయాడు. వెదకబోయిన తీగె వీధిలోకే వచ్చెనే అని. "ఇదిగో నేనే టాలంటుని; కనబట్టంలా ఇంకా ఎందుకు తిరుగుతారు. వెదకబోయిన తీగని నేనే" అన్నాడు.

"నువ్వా! తీగవా!! నయమే నవ్విపోతారు" అన్నాడు అనాచారి జాలిగా హేళనగా నవ్వి.

"నేనే హిడెన్ టాలంటుని (అజ్ఞాత ప్రజ్ఞని)" అన్నాడు రోక్రాని తనమాటలో టీపోస్తూ (టీ ఉత్సాహము నిచ్చును).

'మీమొహం' అన్నాడు దురాచారి. 'హిడెన్ టాలంట్లు కొట్టొచ్చి నట్లు కనబడాలి. అదే కొండగుర్తు' అన్నాడు అతడు అప్పుడు బాల్కనీలోకి వచ్చి నిలబడ్డ డ్రిబ్రిబాల ఉత్తరార్థాన్ని చూస్తూ.

"అదీగాక మేము ఆడటాలెంట్ కోసమే వెతుకుతున్నాం, మొగటాలెంట్లు అక్కర్లేదు' అన్నాడు అనాచారి.

దురాచారి జేబులోంచి ఓఫోటో తీశాడు. చూశాడు. కెవ్వున కేకేసి బాల్కనీ ఎత్తుకి ఎగిరి డిబ్రిబాలని క్లోజప్‌లో చూసి, కిందపడి లేచి

"అదిగో ఆవిడే మేం వెతుకుతున్న టాలెంటు. ఆ టాలెంటు పేరు దిల్రుబాల!" అన్నాడు.

* * * *

ఓ గంటలో దిల్రుబాల ముస్తాబై వాళ్ళ ఎదటికి వచ్చింది మేరిలిన్ మన్రోలా తిప్పుకుంటూ.

మేము 'లిస్బన్ ఫిలిం కంపెనీ' తరపున టాలెంటు హంటుకి వచ్చాం." అన్నది చారి అండ్ చారి.

'మిమ్మల్ని రాడ్రిగో పంపాడుకదూ' అంది దిల్రుబాల.

'ఔను' అన్నాయి చార్లు.

'పదండి.'

'శేరో' అన్నాడు రోడ్రానీ. 'నేను ఈవిడ గార్డియన్ని. లెస్బీని ఓనర్ గిరిలాల్ వచ్చేలోగా ఫిలిములో బుక్ చెయ్యడానికి—"

వాళ్ళు నవ్వుకుంటూ వెళ్ళిపోతున్నారు కిందకి. 'శేరో శేరో అంటూ పరుగెత్తాడు రోడ్రానీ.

లిస్బన్ ఫిలింస్ ఆఫీసులో ఇతన్ని ఎవరూ ఖాతరు చెయ్యలేదు.

వాళ్ళూ వాళ్ళూ మాట్లాడేసుకుని ఊహూ కాయితాల మీద రాడ్రిగో సంతకాలు పెట్టేస్తున్నాడు. రాడ్రిగో కథ చెప్పాడు టూకీగా.

అందులో దొరలిద్దరు రాకెట్టులో ప్రపంచ యాత్రచేస్తూ (రాకెట్లు బాక్సాఫీసు హిట్లూ) ఉంటారుట. భూమ్యాకర్షణకి పైనే వున్నాం గాబట్టి ఫరవాలేదనుకొని, మొలతాడుకి దారాలు పోసి (సైన్సు) రాకెట్ కిటికీలకు కట్టుకుని అంతరిక్షంలో షికారు (ఔట్డోర్ దృశ్యాలు) కి బయల్దేరి, భూగోళం రారమ్మని మరీ మొహమాట పెట్టి ఆకర్షించినందువల్ల (దిల్రుబాల ప్రేమకి సింబలేజేషన్) హడావుడిగా వచ్చేసి సరాసరి

హీరోయిన్ దిల్రుబాల పెరడు సెట్‌మీద తడకల స్నానాల గదిలో (ది విలేజ్ ఎట్మాస్ఫియర్) పెద్ద మ్యూజిక్‌తో పడిపోతారు. దిల్రుబాల కెవ్వున కేకేసి ఇవతలికి వచ్చేసి, సెన్సార్ వాళ్ళ గుర్తుకి రాగానే మళ్లీ కెవ్వున కేకేసి ఇవతలికి వచ్చి ప్యాస్‌పోర్టులు రాకెట్‌లో వుండిపోయాయని గుర్తుకొచ్చి మళ్ళీ లోపలికి పరిగెడతారు. సీన్ ఫేడౌట్ ....

ఆ తరవాత డైనింగు హాల్లో సెకండు హీరోయిను దిల్రుబాల, మెయిన్ హీరోయినూ దొరలిద్దరితోటీ డబుల్ డూయెట్ పాడి, ఆఖరిసారి పల్లవిలో కోరస్ పాడి కంఠాలూ, దరిమిలా మనసులూ కలిపేసుకుంటారు ....డెన్‌దె కిస్. ఫారినర్సేగా! సెన్సారు పేచీ ఉండదు. ది ఇంటర్నేషనల్ లవ్. వాళ్ళని అంతవరకు ప్రేమిస్తూ, చూట్టానికి హీరోళ్ళలావున్న మగన్‌భాయ్, జమన్‌లాల్‌లు ఇద్దరూ అసలు విలన్‌లేనని తెలుస్తుంది. అక్కడితో క్లాష్. డ్రామా! కిడ్నాపింగ్....కాసేపు నాపింగ్. మ్యూజిక్ రఫీ .... దెన్ హౌ రా బ్రిడ్జిమీద తరమడం .... మధ్యలో ఈఫిల్ టవర్ టాప్లు మాంటేజ్. వుయ్ మీన్ ఈఫిల్ టవర్ షాట్‌లు" ....

చివరి కేమవుతుంది? అంది దిల్రుబాల.

'ఎండింగ్ చెప్పను. సీక్రెట్.... స్టేట్‌బాంకు వాల్టులో దాచాం .... సరేగాని మీకు కథ నచ్చిందా' అన్నాడు రాడ్రిగో.

"ఆహా, చాలా నచ్చింది"

"సెబాస్ .... డు యు నో....మీకు తెలుసా? .... ఈ కథ విని నలుగురు ఇండియన్ హీరోయినులు ఏడిసి నట్టుందన్నారు. వేషం వేయ డానికి ఒప్పుకోలేదు. ఇడియట్సు" అన్నాడు రాడ్రిగో.

తోక్రాసీ కళ్ళుమూసే, దొరలూ, దిల్రుబాల, ఫస్టు హీరోయిను వేస్తున్న 'ఇండియన్ ఫ్లవర్' అనే పేరుగల పోర్చుగీసు సెక్స్‌ట్రా రిహార్సలు ప్రారంభించారు. పదినుంచి పన్నెండుదాకా ముద్దులసీనే రిహార్సలు అవుతోంది.

రోశాగ్రినీ కళ్ళుమూసుకుని "మేరే భగవాన్! మేరే కన్హయ్యా.... కహాహలా తూం .... క్యాక ర్తేహో!" అనుకున్నాడు బాధగా.

ఆ తరవాత వారం రోజులలో అతడు పావుగంట కోసారి పైనున్న వాడిని తలచుకుంటూనే ఉన్నాడు. కాని మిత్రుడి పట్ల తన ధర్మాన్ని దానికి మారుపేరయిన దిలుర్బాలనీ మటుకు వదలి పెట్టలేదు. సినిమా కంపెనీవాళ్ళకీ, ఇంటిదగ్గిర ఇరుగుపొరుగులకు కూడా అతను లోకువై పోయాడు. ఒక్కొక్కసారి దిలుర్బాలతో కారులోవెళ్తూ వుండగా దారిలో ఎవరోకనిపిస్తే వాళ్ళని ఎక్కమని రోశాగ్రినీని దింపేసేవారు. మైళ్ళకొద్దీ నడుచుకుంటూ మళ్ళీ కంపెనీకి వచ్చేవాడు. చూస్తూవుండగా దిలుర్బాల పెరిగి పోతోంది సైజులోనూ, అదృష్టంలోనూ కూడా, నాలుగైదు మంచికంపెనీలలో వేషాలు దొరికాయి. డబ్బుచేతికి వచ్చి ఓకారుకొంది. పెద్దమేడలో ఖరీదైన వాటా అద్దెకు తీసుకుంది.

నెల తిరిగేసరికి, విడి బంగళా తీసుకుంది. దానికో మీసాల గూర్ఖాని పెట్టింది. ఫర్లాంగు పొడుగున్న కారు కొనుక్కుంది. రాత్రిగోకే ఆమె దర్శనం కావటం లేదు. రోక్రానీకి దిక్కేమిటి. అయినా అలా గుమ్మంలోపడి ఉండేవాడు. "బేటీ సీతానీ" అంటూ — ఈ పోరుపడలేక ఓ రోజు వెళ్ళగొట్టింది.

ఎప్పుడో సినిమాలో కారెక్టరాక్టరు వేషం వెయ్యాలని ముచ్చట పడుతున్న రోక్రానీకి జీవితంలోనే ఆ అవకాశం వచ్చింది. నవ్వుకుంటూ, ఏడుస్తూ, కోప్పడుతూ లేస్తూ తిరగసాగాడు బొంబాయి వీధులలో. చూసే వాళ్ళకి అతని తరహాలో కారక్ట రాక్షన్‌లు కనిపించి నవ్వుకునేవారు.

ఇలా మతిపోయినా, రోక్రానీ తన ధర్మాన్ని మరచి పోలేదు. తన ఇల్లూవాకిలీ మర్చిపోయి, దిల్రుబాల బంగళా ఛాయల్లోనే వుంటూ వచ్చాడు. అదీ విశ్వాసం అంటే. ఇది గమనించి దిల్రుబాలని బుక్‌చేసిన కొన్ని కంపెనీల వాళ్ళు ఇతనికి చిన్నవేషాలిస్తామన్నారు జాలికొద్దీ.

హఠాత్తుగా ఓ రోజున గిరిధరలాల్ ఊళ్లో దిగాడు. టూరు పూర్తికానేలేదు. అయినా అక్కడికి తెప్పించుకున్న బొంబాయి పేపర్లలో దిల్రుబాల బొమ్మలూ హంగామా చూసి నిర్ఘాంతపోయి, సెక్రటరీ ఉద్యోగానికి రాజీనామా ఇచ్చి చక్కా వచ్చేశాడు — పిట్టకి రెక్కలొచ్చెనే అని దిగులు పడుతూ. తన యింటికి తాళంఉంది. శోక్రానీ పని చేసే దుకాణానికి వెళ్ళాడు. "వో బడా శోక్రా దేనేవాలా ఆద్మీహో" అంటూ షాపుయజమాని, శోక్రానీ దిల్రుబాలతో కలిసి పెద్దవాడై పోయాడని బోలెడు ఏడిచాడు. శోక్రానీ ఇంటిదగ్గర కెళ్ళి వాకబుచేశాడు గిరిలాల్. పెళ్ళాం బిడ్డల్ని వెళ్లగొట్టి, ఇల్లు వదిలేసి సినిమా యాక్టరుతోతిరుగుతున్నాడనీ శోక్రానీ ఇప్పుడు చాలా పెద్దవాడనీ కారూ బంగళా ఉన్నాయనీ చెప్పారు — ఇరుగు పొరుగులు.

'మిత్రద్రోహి' అని హిందీలో అనుకుని దిల్రుబాల బంగళాకి బయల్దేరాడు గిరిలాల్. గుమ్మంలోనే బక్కచిక్కిపోయి, బిక్కమొహం పెట్టుకు బీడీ కాలుస్తున్న శోక్రానీని చూసి, దుమ్మెత్తిపోశాడు గిరిలాల్.

ద్రోహి, కృతఘ్నుడు, వంచకుడు లాంటి మాటలు పొదిగిన వాక్యాలతో శోక్రానీ హృదయాన్ని శతసహస్ర శకలాలుగా చితగ్గొట్టాడు గిరిలాల్.

తరవాత తిన్నగా లోపలి కెళ్ళాడు. సినీతార దిల్రుబాల సోఫాలో అలిసిపోయిన పువ్వులా కూర్చుంది. ఐనా ఐదుగురు లావుపాటి ప్రొడ్యూసర్లను అవలీలగా తిప్పలు పెట్టేస్తోంది. ఆ సీనులోకి గిరిలాల్ దూకుడుగా ప్రవేశించి, దిల్రుబాల ఓనర్‌లా జబర్దస్తీ చేసి మాటాడబోయి రిటర్న్ టిక్కెట్టు కొనుక్కున్న వాడిలా హడావుడిగా ఇవతలి కొచ్చేశాడు.

మొహం వాచిపోయి వుంది.

అదేం అన్నాడు శోక్రానీ.

"చివాట్లేసింది" అన్నాడు గిరిలాల్ టూకీగా.

(చంద్రమండలానికి వెళ్ళే రాకెట్ పైకిపోతున్నప్పుడు క్రమంగా అవసరం తీరినకొద్దీ, తనను అందాకా మోసుకువచ్చిన సాకెట్‌లను వదిలేస్తుంది. తారాపథాని కెళ్ళే తారలూ అంతే అండిట దిల్రుబాల తను నటిస్తున్న రాకెట్ కథ చిత్రంలో పాయింట్లు గుర్తుకు తెచ్చుకుని. కాని కింద పడేటపుడు ఎవరూ సాయం ఉండరు అని ఘాటుగా డైలాగుచెప్పి చక్కా వచ్చాడు గిరిలాల్)

అప్పుడు ఇద్దరూ జాయింటుగా చేజారిన పిట్టకోసం ఏడిచారు.

తరవాత గిరిలాల్ ఏంచేశాడనీ: అతని కోపం అంతా రోక్సానీ మీదకి తిరిగింది. నేనంటే అగ్గగ్గలాడి పోయే పిల్ల ఇలా పొగరెత్తి నన్నే గసిరి వెళ్ళ గొట్టిందంటే, అందుకు నువ్వే కారణం అన్నాడు. దిల్రుబాలని నేనే పైకితెస్తే ఎంత గడించేవాడినో అని వాపోయాడు. ఛీ కృతఘ్నుడా. విశ్వాస హీనుడా — ద్రోహీ, నిన్ను నమ్మినందుకు మంచి టోకరా యిచ్చావు అన్నాడు. ఇంకో క్షణం తరవాత అతనికి పెద్ద ఊహ కలిగింది. దుష్టుడా! అన్నాడు. దుష్టుడా నువ్వింకా మోసం చేస్తున్నావు. దిల్రుబాలా నువ్వూ ఒకటే. నేను పోట్లాడతానని మీరు కుట్రచేసి ఇలా నాటకం ఆడారు. నీ ముష్టిచొక్కా ఏడుపు మొహం అన్నీ దొంగనాటకాలే. నేను పోగానే మీరు కలిసిపోయి నవ్వుకుంటారు అన్నాడు.

రోక్సానీ, కాదుమొర్రో అని మొత్తుకున్నా గిరిలాల్ వినలేదు. ఏంచెప్పినా నమ్మలేదు. వేషం ఇమ్మని కాళ్ళా వేళ్ళా పడినా ఛీ పో అన్నాడు. చివరికేమయింది తెలుసా? వేషం యివ్వకపోడమే కాదుగదా తనకు తెలిసిన అన్ని కంపెనీలలోనూ రోక్సానీ తనకు ద్రోహం చేశాడనీ చూస్తూ ఉండగా కాపరాలు కూలదోసే, దుష్టుడనీ ప్రచారం చేసి అతనికి ఎక్కడా చిన్న వేషంకూడా పుట్టకుండా కట్టుదిట్టం చేశాడు. డెమాక్రసీలో లంచగొండితనం చెల్లినంతకాలం అంతా బాగానే ఉంటుంది. బయటపడితే మటుకు అంతా వెలేస్తారు.

ఇదీ అంతే. అందరూ ఇతన్ని కృతఘ్నుడని ముద్రవేసి దూరంగా వుంచారు. లోకాస్రీనీ తిరిగి తిరిగి తిండిలేక మాడి, పశ్చాత్తాపంతో స్వగ్రామం వెళ్ళి పెళ్లాంకాళ్లమీద పడి లేచి, మళ్ళీ బొంబాయి రాకుండా, అక్కడే డాల్‌మోటా అమ్మకు బతుకుతున్నాడు. అదీ కథ. అంచేత ప్రపంచం తీరే అంత. విశ్వాసం కోసం వెతక్కు. అంతకన్న దేశవాళీ చిత్రాలలో కళాఖండాలకోసం వెతకొచ్చు. అంతేకానీ—

* * * *

ఔనుగాని వరహాలరాజూ ఈ కథ విన్నారు గదా ఇందులో మీకు కథ బలీయం అనిపించిందా. స్నేహితుడి కోసం అంత త్యాగం చేసిన లోకాస్రీనీకి ఆ శిక్ష న్యాయమేనా? విధి అలా చేయించిందా కథ అలా చేయించిందా? మీరే లోకాస్రీనీ అయితే పాసార్థి ఈ కథ నెలా వ్రాసేవాడు? చెప్పండి అన్నాడు రాయుడు.

కథదేముంది. విధి వశాత్తు ఇలా జరిగింది. నేను కాదు ఎవరేనా సరే ఇలాగే అవుతుంది అన్నాడు రాజు లోకాస్రీనీమీద జాలిపడుతూ. రాయుడు విరగబడి నవ్వాడు.

"అదే తమాషా. అక్కడే మీరు తప్పులో కాలేశారు. ఈ కథ లాష్టుసీనులో గిరిలాల్‌కి వచ్చిన అయిడియా ఏమిటి? లోకాస్రీనీ దిల్రుబాలా ఒకటేనని, తనని వదిలించు కోడానికే లోకాస్రీనీ ముష్టిచొక్కా, బిక్క మొహం ధరించి దొంగనాటకం ఆడుతున్నాడనీ అన్నాడు కదా. వచ్చినపేరు ఎలాగా వచ్చిందీ. నేనైతే, ముందరే ఆదారిలో కథ నడిపేవాడిని. దిల్రుబాల ఎప్పుడైతే కంట్రోలు తప్పుతోందని అనుమానం కలిగిందో అప్పుడే నేను విజృంభించి, ఆమెని పది కంపెనీలకి స్వయంగా తీసికెళ్ళి బుక్ చేయించి, హడావుడిచేసి నా ఓనర్‌షిప్‌ని గట్టిచేసుకునేవాణ్ణి. ఆమెను బుక్ చెయ్యాలంటే, నాకు కారెక్టరాక్టరు కారెక్టరు ఇచ్చితీరాలని షరతుపెట్టి నేనూ పెద్దవాణ్ణయిపోయేవాణ్ణి. కారూ, పేరూ, డబ్బూ, ఫస్టుక్లాసు హీరోయినూ

నాచేతిలో ఉన్నప్పుడు నాకు అడ్డేమిటి. గిరిలాల్‌కి, పాతవాగ్దానాలకీ నేనేల భయపడవలె....

"చూశారా. అదేతేడా. మీదగ్గిర ఈ తెలివితేటలు లేవుగాబట్టే మీరు సినిమాకి అన్‌ఫిట్ అన్నాను. ఇహ లాభంలేదు. రై లెక్కెయ్యండి" అన్నాడు రాయుడు.

రాజు 'అంతేనా' అని దిగాలుపడి దిగజారిపోయాడు.

కాళ్ళూ చేతులూ, దిగజారిపోయిన ఆశలూ ఈడ్చుకుంటూ ఇద్దరూ మెల్లిగా సుబ్బన్న బంగళాకు చేరేవరకూ వర్షం ప్రారంభమైంది.

"సుబ్బన్నగారు కోపంగా ఉంటారు. ఇపుడు లేపొద్దు. పొద్దున్న మాటాడదాం. అందాకా ఈ వరండాలో చలిగాలి పీలుస్తూ షవర్ బాతూ రెస్టూ తీసుకుందాం" అన్నాడు రాయుడు. రాజు మాటాడలేదు. చలికి వణికిపోతున్నాడు.

రాయుడు మెల్లిగా వెచ్చని కబుర్లతో కల పన్ని అందులో బంగళా కట్టి అందులో రాజును పడుకోబెట్టి, తను దాని తాలూకు గెస్టుహౌస్‌లోకి వెళ్ళి తలుపేసుకు పడుకున్నాడు.